# రాజ్యము బలము మహిమా నీవే నీవే!!

**చిత్రం: రాజాధిరాజు (1980)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: మోదుకూరి జాన్సన్**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

రాజ్యము బలము మహిమా నీవే నీవే!!
జవము జీవము జీవన నీవే నీవే!!

రాజ్యము బలము మహిమా నీవే నీవే!!
జవము జీవము జీవన నీవే నీవే!!
మరియ తనయ.. మధుర హృదయ..
కరుణామయా.. కరుణామయా!!

రాజ్యము బలము మహిమా నీవే నీవే!!
జవము జీవము జీవన నీవే నీవే!!
మరియ తనయ.. మధుర హృదయ..
కరుణామయా.. కరుణామయా!!

**చరణం 1:**

అవసరానికి మించి ఐశ్వర్యమిస్తే.. మనిషి కన్ను మిన్ను కానబోడేమో??
కడుపుకు చాలినంత కబళమీయకుంటే..మనిషి నీతి నియమమం పాటించడేమో??

మనిషి మనుగడకు సరిపడనిచ్చి..

శాంతి, ప్రేమ, తృప్తి నిచ్చి॥

మనిషి మనుగడకు సరిపడనిచ్చి..

శాంతి, ప్రేమ, తృప్తి నిచ్చి॥

గుండె గుండె నీ గుడి దీపాలై..

అడుగు అడుగు నీ ఆలయమయ్యే..

రాజ్యమీవయ్యా.. నీ రాజ్యమీవయ్యా॥

## చరణం 2:

అర్హత లేని వారికి అధికారం ఇస్తే.. దయా ధర్మం దారి తప్పునేమో??

దారి తప్పిన వారిని చేరదీయకుంటే.. తిరిగి తిరిగి తిరగబడతారేమో??

తగిన వారికి తగు బలమిచ్చి..

సహనం, క్షమ, సఖ్యత నిచ్చి॥

తగిన వారికి తగు బలమిచ్చి..

సహనం, క్షమ, సఖ్యత నిచ్చి॥

తనువు తనువు నిరీక్షణ చాలై..

అణువు అణువు నీ రక్షణ సేనయ్యే..

బలమీవయ్యా.. ఆత్మ బలమీవయ్యా॥

## చరణం 3:

శిలువపైన నీ రక్తం.. చిందిన నాడే.. శమదమాలు శోభించెను గాదా??

నీ పునరుద్ధానంతో రక్షణ రాజిల్లీ.. శోకం మరణం మరణించెను గాదా??

చావు పుటుక నీ శ్వాసలనీ..

దయా దండన పరీక్షలనీ॥

చావు పుటుక నీ శ్వాసలనీ..

దయా దండన పరీక్షలనీ!!

ఉనికి ఉనికి నీ వెలుగు నీడలని..

సత్యం మార్గం సర్వం నీవనీ..

మహిమ తెలుపవయ్యా.. నీ మహిమ తెలుపవయ్యా!!

రాజ్యము బలము మహిమా నీవే నీవే!!

జవము జీవము జీవన నీవే నీవే!!

మరియ తనయ.. మధుర హృదయ..

మరియ తనయ.. మధుర హృదయ..

కరుణామయా.. ఆ ఆ.. కరుణామయా!!